# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 23 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు

# తెలంగాణ జాగృతి నివేదిక

## ఎమ్మెల్సీ కవిత

వివరాలు 2లో



హైదరాబాద్ : కుల సర్వే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి సంస్థ నిర్ణయించింది. తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావుకు జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివేదికను అందించనున్నారు.

చందనం... నూనెతోనే

# మంటలు...

- అపోహలను నమ్మి ప్రచారం చేయద్దు
- ప్రమాదవశాత్తే విగ్రహానికి మంటలు అంటుకున్నయ్
- కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి





కార్తీకమాసం సందర్భంగా విగ్రహానికి వేసిన చందనం, నూనెతోనే మంటలు వ్యాప్తి చెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని అమరేశ్వర ఆలయంలోని హనుమాన్ విగ్రహానికి మంటలు అంటుకున్న సంఘటనపై శుక్రవారం మాహదేవ్‌పూర్ సిఐ రామచందర్ రావు, ఎస్సై, పవన్ కుమార్‌తో కలిసి ఆయన విచారణ చేపట్టారు.

\- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

వివరాలు 5లో

## మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

### బైక్, లారీ ఢీ ఇద్దరు యువకులు మృతి




**మెదక్:** మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. బైక్, లారీ ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన పిల్లికొట్యాల్ వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. శంకరం పేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన నవీన్(23), వంశీ(25), నవీన్ సోదరి భాగ్య ముగ్గురు కలిసి బైక్ వెళ్తున్నారు. ఈ కక్రమంలో పిల్లికొట్యాల్ వద్ద బైక్‌ను లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. భాగ్యకు తీవ్ర గాయాలవ డంతో పరిస్థితి విషమంగా మారింది. గమనిం చిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి భాగ్యను హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివారలు తెలియాల్సి ఉంది.

# అబద్ధాలు చెప్పడం సీఎంకు అలవాటైంది

మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు

గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి

- రైతులందరూ కళ్లల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు



వివరాలు 2లో

## ప్రాణాలు పోయినా భూములివ్వం..

### కందుకూరు, కొడంగల్‌లో తిరగబడ్డ రైతులు

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నికంకుశంగా వ్యవహరిస్తున్నది. భూసేకరణ పేరుతో నిర్బంధకాండ కొనసాగిస్తున్నది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రైతుల భూములను లాక్కుంటు న్నది. ఫార్మా సిటీ పేరిట లగచర్ల రైతులు తిరగబడిన ఘటన మరువకముందే తాజాగా రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కొంగరకలాన్‌లో మరోసారి రైతులు తిరగబడ్డారు. ప్రాణం పోయినా ఫ్యూచర్ సిటీకి మా భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. భూములు ఇచ్చే ప్రసక్తే లేదంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. భారీ ఎత్తున పోలీసులను మోహరించి సర్వే పనులు చేపపడుతున్నారు.కాగా,30 వేల ఎకరాల్లో ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మించనున్నది. హైదరాబాద్ నగర శివార్లలో నిర్మించాలని తలపెట్టిన ఫ్యూచర్ సిటీ కోసం అదనంగా 16 వేల ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం ది. ఇప్పటికే ప్రభుత్వం దాదాపు 13,973 ఎకరాల భూమిని సిద్ధం చేసింది. దీనికి అదనంగా 16 వేల ఎకరాలకు పైగా భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని సర్కారు



నిర్ణయించింది. అంటే మొత్తం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనుంది. ఫ్యూచర్ సిటీ కోసం అదనంగా16 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ విధానంలో సేకరించనున్నారు.

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

02లో

సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

## చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

### పది మంది నక్సల్స్ హతం

**సుక్మా,:** చత్తీస్‌ఘడ్ లోని సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సల్స్ హతం అయ్యారు. బెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. అయితే నక్సల్కేట్లను మట్టుపెట్టిన తర్వాత డిస్ట్రిక్ రిజర్వ్ గార్డులు సంబరాలు చేసుకున్నారు. నక్సల్స్‌ను హతమార్చిన ఆనందంలో చిందేశారు. గన్నులు పట్టుకుని .. గుంపులుగా డ్యాన్స్ చేశారు. గిరిజన తెగల స్టయిల్‌లో నృత్యం చేశారు. కొరాజ్‌గూడ, దంతేస్పురం, నాగారం, బందార్పదార్ గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో కొంటా, కిస్టారం ఏరియా కమిటీ నక్సల్స్ సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో.. ఉదయం ప్రత్యేక దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతం నుంచి 10 మంది నక్సల్కేట్ల మృతదేహాలను రికవరీ చేసినట్లు ఐసీ సుందర్‌రాజ్ తెలిపారు. నక్సల్స్ నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్సాస్ రైఫిళ్లు, ఏకే-47, ఎస్‌ఎల్‌ఆర్ గన్లను కూడా సీజ్ చేశారు.జిల్లా రిజర్వ్ గార్డులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు కూడా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

### సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**హైదరాబాద్:** రైతుల పంటలు పండిరచే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గడప మల్లేశ్, దయానంద్,జనార్దన్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం.. పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

**కుమ్రంభీం ఆసిఫాబాద్:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పత్తి పంట దిగుబడి రాక.. ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జైనూర్ ఎస్‌ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన రైతు దక్రే రాందాస్ తనకున్న రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. పత్తి పంట సరిగ్గా పండక పోవడంతో మనస్థాపం చెంది గురువారం సాయంత్రం గ్రామ శివారులోని రోడ్డు పక్కన పురుగు మందు తాగి స్పృహ కోల్పోయి పడి ఉండడంతో అతని భార్య శకుంతలతొ పాటు ఆమె మరిది దేవిదాస్ మరియు అల్లుడు కలసి రాందాస్ ను వెంటనే ఉట్నూరు హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో శుక్రవారం మృతుడి భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.



## త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక

ఈ మేరకు శుక్రవారం తన నివాసంలో కల్వ కుంట్ల కవిత తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించిన సంగతి విదితమే. ఆ సమావేశా ల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది.జిల్లాల వారీగా పూర్తి వివరాలు, బీసీల లెక్కలతో తెలంగాణ జాగృతి సమగ్ర నివేదికను రూపొందించింది. తెలంగాణ సామాజిక స్వరూపాన్ని ఆవిష్కరించే విధంగా పకడ్బందీగా నివేదికను తయారు చేశారు. నివేదిక రూపకల్పనతో బీసీ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, ఇతర నిపుణుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రీకృష్ణ కమిటీకి కూడా ఇదే తరహాలో నివేదిక సమర్పించడం గమనార్హం. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదని తెలిపారు. సమాజంలో అంతరాలను రూపుమాపడానికి, బలహీనవర్గాలను మరింత పైకి తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెంచాల్సిందే నని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వేను నామమాత్రంగా కాకుండా పకడ్బందీగా చేసి రిజర్వేషన్లు పెంచి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు, గత 17 సంవత్సరాలుగా అనేక అంశాల్లో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంలో క్రియాశీలకంగా వ్యవహరించింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల కోసం కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో తెలంగాణ జాగృతి అవిశ్రాంతంగా పోరాటం చేసింది.

## అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైంది

**హైదరాబాద్:** హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమం త్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దు టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనం దుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మె ల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసు కు న్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహు ల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాం గ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మళ్లీ కేసీఆర్ సార్ ప్రభుత్వమే రావాలి అని ఖమ్మం రైతులు చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏం మార్పు వచ్చింది? రైతుబంధు, బతుకమ్మ చీరలు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, దళిత బంధు, గొర్రె పిల్లల పంపిణీ, బీసీ బంధు.. ఇలా అన్నీ బంద్ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి హామీ మహిళలకు రూ. 2500 ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు. భట్టి విక్రమార్క ఇంటింటికి బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చాడు. ఒక్కొక్క మహిళకు రూ. 27500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిరది ఈ 11 నెలల్లో. మహిళల ఓట్లు దండుకొని మోసం చేశారు. కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని మోసం చేశారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలం గాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడిరది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ఏ ముఖ్యమంత్రి అయినా దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పుతారా? పాలకులు పాపం చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందని అయ్యగారు చెప్తే నేను దేవాలయాలకు వెళ్ళాను. రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తానని ఒట్టు పెట్టి మోసం చేశాడని పాపపరిహారం చేశాను. అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఓట్లు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాల్కెందని హరీశ్‌రావు తెలిపారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. ముఖ్యమంత్రి మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబో తుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో. ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

## 26న ఓయూలో జాబ్‌మేళా

హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివ ర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు.

## సిఎంతో జేప ఏరియల్ మూర్ భేటీ

**హైదరాబాద్:**సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ జేప ఏరియల్ మూర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిపై చర్చించారు

## మహారాష్ట్రలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

### ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పవుతాయి

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

**కర్ణాటక:** మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్న కూటమిలే విజయం సాధిస్తాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిలే విజయం సాధిస్తాయంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తప్పవుతాయని డీకే చెప్పారు.ఉత్తర కన్నడ జిల్లాలోని మురుడేశ్వర దేవాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. 'తప్పకుండా మేమే గెలుస్తాం. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతాయి' అని అన్నారు. తాను మహారాష్ట్రలో ప్రచారం నిర్వహించానని, అక్కడి జనాధరణను చూస్తే తప్పకుండా గెలుస్తామనే నమ్మకం కలిగిందని డీకే చెప్పారు.ఇదిలావుంటే మహారాష్ట్రలో స్వల్ప తేడాతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమే విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. తాను మహారాష్ట్రకు వెళ్లానని, పలువురు నేతలతో మాట్లాడానని, పరిస్థితి ప్రతిపక్ష కూటమికే అనుకూలంగా ఉందని చెప్పారు.

# మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుంది





## -అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల నవంబర్22(నినాదం న్యూస్):-** చేవెళ్ల మండలం రామన్నగూడెం గ్రామంలో దయాకర్ ఏర్పాటుచేసిన హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహాపడి పూజ వైభవంగా కనుల పండువగా జరిగింది. స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు భక్తిపాటలు ఆలపిస్తూ భక్తిభావంలో మునిగితేలారు. ఈ మహా పడిపూజలో మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ అయ్యప్ప మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుందని అన్నారు. అనంతరం షాబాద్ మండలం సీతారాంపూర్ లో సీతారాంపూర్ సీతారామచంద్రస్వామి ఆలయంలో మాజీ ఉప సర్పంచ్ కటిక సందీప్ ఏర్పాటుచేసిన, ప్రత్యేక పూజా కార్యక్రమలాలో పాల్గొన్న ఎమ్మెల్యే లు సబిత ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి , మాజీ జడ్పీటిసి పట్నం అవినాశ్ రెడ్డి, ప్రజలు, అయ్యప్ప స్వాములు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు పెన్నిధి సీఎం రిలీఫ్ ఫండ్







**చేవెళ్ల నవంబర్22(నినాదం న్యూస్):-** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు భరోసా పేదల పెన్నిధి అని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని వారి స్వగృహంలో సీఎం సహాయనిది చికిత్స కొరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులను భీమ్ భరత్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు కాపాడేందుకు ప్రభుత్వం చికిత్స కొరకు, ఈ రుణాలను అందజేస్తుందని ఆయన తెలిపారు. ప్రమాదవ సత్తు గాయపడిన బడుగు బలహీన మధ్యతరగతి పేదల కొరకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డి పల్లె గ్రామ మాజీ సర్పంచ్ ఆత్మహత్య

**నాగర్కర్నూల్ :** కొండారెడ్డి పల్లె గ్రామ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడడం కలచివేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సొంత గ్రామంలో ఉన్న దారుణ పరిస్థితికి సాయిరెడ్డి ఆత్మహత్య నిదర్శనం అని ఆయన అన్నారు.రేవంత్.. నీ సొంత గ్రామ మాజీ సర్పంచ్ ఆత్మహత్య ఉసిగొల్పిన వాళ్లపై చట్ట రీత్యా చర్యలకు సిద్ధమా..? మీ అన్నదమ్ముళ్ల అరాచకాలు శృతి మించాయనడానికి ఇది నిదర్శనం కాదా..? సాయిరెడ్డి మృతికి కారణమైన మీ అన్నదమ్ముళ్లపై చట్టరీత్యా హత్యా నేరం పెట్టాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.




# ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## -ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్




**భీమదేవరపల్లి నవంబర్ 22(నినాదం న్యూస్):** ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పేదలకు మెరుగైన విద్యా, వైద్యం అందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం భీమదేవరపల్లి మండల ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రజలకు అందకుండా కార్పొరేటీకరణ శరవేగంగా జరుగుతుందన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రి నిర్మించి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజల జీవితాల్లో ఆర్థిక, సామాజిక మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాడుగుల భరత్, మాడుగుల శ్రీకాంత్, జేరిపోతుల సాయి, మాడుగుల వాసు, పుల్ల హరీష్, మాడుగుల శంకర్, మాడుగుల తనుజ్, కండె శ్రావణ్, మాడుగుల మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి

## -రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి నవంబర్ 22(నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, తూముల సదానందం ఆధ్వర్యంలో నేడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరించనున్నట్లు భీమదేవరపల్లి మండలం అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, అంబేద్కర్ వాదులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# భారీ కొమ్మలు కరెంటు వైర్ల పై పడి ఇబ్బంది



**అల్వాల్, నవంబర్ 22 (నినాదం న్యూస్):** ఆల్వాల్ డివిజన్ వెంకటరమణ కాలనీలో చెట్లు నరికే తరుణంలో భారీ కొమ్మలు కరెంటు వైర్లపై పడి కరెంటు స్తంభాలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొద్దిసేపు వాహనదారులకు ఇబ్బందిగా ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏడిఈ రామాచారి తో కలిసి పర్యవేక్షించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి కరెంటు సప్లై వచ్చే విధంగా విద్యుత్ అధికారి ఏడి రమచారికి ఆదేశించారు. తక్షణమే చర్యలు చేపడతానని ఏడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అధికారి సమ్మయ్య కాలనీవాసులు నాయకులు ప్రేమ్, సయ్యద్ హుస్సేన్, పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు హనుమాన్ విగ్రహానికి మంటలు..!






**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 22 నినాదం న్యూస్** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో కాకతీయ కాలంనాటి ప్రసిద్ధి చెందిన అమరేశ్వర ఆలయం లోని హనుమాన్ విగ్రహంకు మంటలు అంటుకున్నాయని వచ్చిన సమాచారం మేరకు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాహదేవ్ పూర్ సిఐ రామచందర్ రావు మహాదేపూర్ ఎస్సై, పవన్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి అంబటిపల్లి గ్రామస్తులను, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులను, ఆలయ పూజారిని విచారించగా గురువారం రోజున కార్తీక మాసం సందర్భంగా కుజదోష పూజను నిర్వహించిన అనంతరం మధ్యాహ్నాం ఒంటిగంటకు భక్తులు హనుమాన్ విగ్రహానికి చందనం మరియు నూనె పూసి తర్వాత ఎండు కుడుకలలో నూనె పోసి దీపం వెలిగించి హనుమాన్ విగ్రహం పాదాల వద్ద పెట్టి వెళ్ళిపోయారు అనంతం పూజారి కూడా ఇంటికి వెళ్లారు ప్రమాదవశాత్తు హనుమాన్ పాదాల వద్ద పెట్టిన కుడుకలోని దీపం అంటుకొని విగ్రహానికి గల చందనం మరియు నూనెల వల్ల మంటలు వ్యాపించాయి అని ప్రాథమిక దర్యాప్తులో తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను ప్రచారం చేయవద్దు నమ్మవద్దని పోలీసు వారి విజ్ఞప్తి చేశారు ఈ విషయంలో పూర్తి సమాచారం నిమిత్తం దర్యాప్తు చేయడం జరుగుతుందని ఇట్టి విషయంలో ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ డి పి ఓ, కాటారం గడ్డం రాంమోహన్ రెడ్డి తెలిపారు.

# సాయిరెడ్డిది ఆత్మహత్య కానే కాదు.. సీఎం సోదరులు చేసిన హత్యనే



హైదరాబాద్ : సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డిది ఆత్మహత్య కానే కాదు.. ముఖ్యమంత్రి సోదరులు చేసిన హత్యనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పోలీసులు సూసైడ్ నోట్ ఆధారంగా అనుముల బ్రదర్స్ పై కేసు నమోదుచేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు కేటీఆర్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రదర్స్ అరాచకాలు తట్టుకోలేక సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. ఇది ఆత్మహత్య కానే కాదు.. ముఖ్యమంత్రి సోదరులు చేసిన హత్య ఇది. ఆరు నెలల క్రితం ఒక యూట్యూబ్ చానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారనే కక్షతో.. 40 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇంటి ముందు పశువుల దవాఖానాను కట్టడమే కాకుండా.. సీఎం ఆదేశాలతో ఇంటికి దారి కూడా లేకుండా అడ్డంగా గోడ కట్టేందుకు పూనుకోవడంతోనే తీవ్ర మనస్థాపానికి గురై సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.రెండుసార్లు కొండారెడ్డిపల్లికి సర్పంచ్‌గా ఎన్నో సేవలందించిన వ్యక్తిని గౌరవించాల్సింది పోయి, 85 ఏళ్ల వయస్సున్న పెద్దాయన అని కూడా చూడకుండా గత కొన్ని నెలలుగా వేధింపులకు గురిచేయడంతో తట్టుకోలేకే చివరికి పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్ లో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి బ్రదర్స్ తనపై కక్ష కట్టడం వల్లే చనిపోతున్నానని సాయిరెడ్డి స్పష్టంచేసిన నేపథ్యంలో.. దీనికి సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలి. పోలీసులు సూసైడ్ నోట్ ఆధారంగా కేసు నమోదుచేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఇటీవల సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన ఆడబిడ్డలపై దమనకాండను దేశం మరిచిపోకముందే.. సీఎం సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చూస్తుంటే.. రాష్ట్రంలో సీఎం, ఆయన సోదరుల అరచకాలకు అంతేలేకుండా పోయిందని స్పష్టమవుతోంది. ఇది ప్రజాపాలన కాదు.. అరాచక పాలన, నియంత పాలన, దుర్మార్గపు పాలన అని కేటీఆర్ మండిపడ్డారు.

# త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ :** కుల సర్వే, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక అందించాలని తెలంగాణ జాగృతి సంస్థ నిర్ణయించింది. తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావుకు జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివేదికను అందించనున్నారు.ఈ మేరకు శు క్రవారం నాడు తన నివాసంలో కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపుపై కొన్ని నెలల క్రితం జాగృతి అధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించిన సంగతి విదితమే. ఆ సమావేశాల్లో తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నేతలు, మేధావులు, జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. వాటిని క్రోడీకరించి తెలంగాణ జాగృతి నివేదికను రూపొందించింది.జిల్లాల వారీగా పూర్తి వివరాలు, బీసీల లెక్కలతో తెలంగాణ జాగృతి సమగ్ర నివేదికను రూపొందించింది. తెలంగాణ సామాజిక స్వరూపాన్ని ఆవిష్కరించే విధంగా పకడ్బందీగా నివేదికను తయారు చేశారు. నివేదిక రూపకల్పనతో బీసీ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, ఇతర నిపుణుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శ్రీకృష్ణ కమిటీకి కూడా ఇదే తరహాలో నివేదిక సమర్పించడం గమనార్హం.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదని తెలిపారు. సమాజంలో అంతరాలను రూపుమాపడానికి, బలహీనవర్గాలను మరింత పైకి తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెంచాల్సిందేనని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వేను నామమాత్రంగా కాకుండా పకడ్బందీగా చేసి రిజర్వేషన్లు పెంచి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు, గత 17 సంవత్సరాలుగా అనేక అంశాల్లో తెలంగాణ జాగృతి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంలో క్రియాశీకలంగా వ్యవహరించింది.

# కొంపల్లి ఎస్‌టిజి గ్రాండ్ హెూటల్లో ఘనంగా కెరీర్ ఫెయిర్ వేడుకలు



**కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (నినాదం న్యూస్ ) :** దీక్ష కాలేజెస్ మేనేజింగ్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కొంపల్లి ఎస్ పి జి గ్రాండ్ హెూటల్లో ఘనంగా కెరీర్ ఫెయిర్ వేడుకలు నిర్వహించారు. దీక్షా జూనియర్ కళాశాల, ఎడ్యుకేషన్ ఎరీనా విద్యాసంస్థలు సంయుక్తంగా ఆల్ ఇండియా డీమ్డ్ యూనివర్సిటీ కెరీర్ ఫెయిర్ -2024 నిర్వహించారు. దీక్షా కాలేజ్ కొంపెల్లి , ఈసీఐఎల్ దీక్ష కాలేజ్, 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యూనివర్సిటీల ప్రొఫెసర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సూర రవి చంద్రారెడ్డి విద్యార్థులకు పలు మార్గదర్శకాలు చేశారు. ఈ ఫెయిర్‌లో భారతదేశం లోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు అయిన " ఎస్ ఆర్ ఎమ్, ఏ ఎం ఆర్ ఐ టి ఏ, బి ఈ ఎన్ ఎన్ ఈ టి, గీతం, ఏ ఎం ఐ టి వై, చండీగర్, ఎం ఐ టి.తదితర యూనివర్సిటీలు సమావేశంలో పాల్గొన్నాయి. కొంపల్లి లొ ఉన్న వివిధ కళాశాలల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన ఎం . శ్రీకాంత్ , శ్రీనివాస్ తో పాటు దీక్ష కాలేజ్ స్టాఫ్ మెంబర్స్ అందరూ కలిసి విజయవంతం చేశారు.



ఆలయాల అభివృద్ధికి చేయుతనందిస్తాం : ఎమ్మెల్యే బండారి %మీాూ దీ్ఘఅ్ఖతీఱ% ఎ ఆలయాల అభివృద్ధికి(%ఏవఎజూశ్రీవం%) తమవంతు తోడ్పాటు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి(%మీాూ దీ్ఘఅ్ఖతీఱ%) అన్నారు. హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్‌లో నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపన మహెూత్సవ పూజా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

# ఆలయాల అభివృద్ధికి చేయుతనందిస్తాం : ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్, నవంబర్ 22 :** ఆలయాల అభివృద్ధిక తమవంతు తోడ్పాటు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్‌లో నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపన మహెూత్సవ పూజా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షల మేరకు పనులు చేపడుతున్నామని చెప్పారు. ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయ మన్నారు.సమిష్టిగా పనులు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమంలో కలిసిరావాలని సూచించారు. అధ్యాత్మికత ప్రజలలో శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, గడ్డం సాయయికిరణ్, డా.చారి, సోమమిరెడ్డి ,పవన్, శంకర్, చాంద్‌పాషా, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్ష్యం

- **మన సంస్కృతిని కాపాడుకుందాం**
- **పీ.సుగుణాకర్ రావు, అధ్యక్షులు కార్తీక దీపోత్సవ సమితి, బీజేపీ సీనియర్ నాయకులు**



**కరీంనగర్, నవంబర్ 22(నినాదం న్యూస్) :** ప్రపంచంలో మన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దీని విశిష్టతను చాటి చెప్పుతూ భావితరాలకు అందజేయవలసిన బాధ్యత మనకుందాని కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. అలాగే మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టత మైనదని శివకేశవులు ఇరువురిని ఆరాధించే ఈ మాసం ప్రత్యేకత అని అన్నారు. కార్తీక మాసంలో దీపారాధన, దీపోత్సవం ద్వారా చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్షమని తెలిపారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కొరకు మన పూర్వీకులు ప్రారంభించారని అలాంటి వారసత్వాన్ని మన భావితరాల వారికి అందజేయాలని తెలిపారు. కరీంనగర్ నగరంలోని గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో మన సాంస్కృతిక సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే ఉద్దేశంతో కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని. ఈ సంవత్సరం కూడా మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో గల టీటీడీ కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, పుర ప్రముఖులు, ఆధ్యాత్మికచింతకులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆహ్వానిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, దుర్గం మారుతి, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజ మరియు పాల్గొన్నారు.

# సదరణ్ డ్రామా ఫెస్టివల్‌లో ఉత్తమ నటిగా ఎంపికైన పారమిత విధ్యార్ధిని




**కరీంనగర్, నవంబర్22 (నినాదం న్యూస్) :** సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో భాగంగా నవంబర్ 14, 15 తేదీలలో బెంగుళూరులో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు ప్రదర్శించిన నాటకంలో ఉత్తమ నటి గా 10 వ తరగతి చదువుతున్న నాగ జైత్ర ఎంపికైనట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల బెంగుళూరులోని విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ మ్యూజియం వేదికగా సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలో స్వయంకృతాపం అనే పేరుతో ఆధునికత అభివృద్ధి అనే ఆలోచనలతో ప్రకృతిని వినాశనం చేసి అనారోగ్య సమస్యల వలయంలో ఏవిధంగా కొట్టు మిట్టాడుతున్నాడు అనే అంశాన్నిచక్కని అభినయ రూపంలో కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఇట్టి పోటీలలో 5 రాష్ట్రాలనుండి 10 బృందాలు పాల్గొనగా, పారమిత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న నాగ జైత్ర ఉత్తమ నటిగా ఎంపికైనట్లు విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ మ్యూజియం డైరెక్టర్ బి. యస్. రఘువీర్ ప్రకటించారు. సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో వరుసగా 3 సంవత్సరాలుగా పాల్గొని అందరిని ఆకర్షించే విధంగా నటించడం గర్వకారణం అని పారమిత పాఠశాలల ఛైర్మన్ కొనియాడారు. అలాగే పోటీలలో పాల్గొన్న అమితేశ్వర్, అర్జున్, సంప్రీతి, శ్రీనిధి, సమీక్ష, సుహృత, అనుశ్రీ, నాగ జైత్ర విధ్యార్థుల బృందంను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి నాటిక పోటీలలో తమ అద్భుత ప్రదర్శన తో అందరి మనసులు చూరగొన్న విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, ప్రాచీ, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్స్ డైరెక్టర్ బాలస్వాతి, డాన్స్ మాస్టర్ మధుకర్, చిత్రకారుడు మోహన్, చిరంజీవి ఉపాధ్యాయులు అభినందించారు.

# చలికాలం కీళ్లు భద్రం!



హలో మేడం. చలికాలంలో కీళ్ల నొప్పులు అధికం అవుతాయి. ఆర్థరైటిస్‌లాంటి సమస్యలు ఉన్నవాళ్లకి కూడా ఎముకల నొప్పులు ఎక్కువ బాధిస్తాయి కదా! ఇలాంటి వాళ్లు వీటి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు ఆహారపరంగా, ఆరోగ్యపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో కండరాలు సంకోచిస్తాయి. దాంతో కీళ్ల కదలికలు మందగించి, కాస్త బిగుతుగా తయారవుతాయి. అంతేకాదు, కండరాలు పట్టేయడం కారణంగా రక్త సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతాయి. దీంతో కీళ్లు, కండరాల నొప్పులు ఏర్పడతాయి. వెచ్చని దుస్తులు ధరించడం, అవసరం అయినప్పుడు హీట్ ప్యాడ్‌లు వాడటంతో పాటు పోషకాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, బరువును అదుపులో ఉంచుకోవడంలాంటి వాటి ద్వారానూ ఈ సమస్యలను అధిగమించవచ్చు. అలాగే ఆహారంలో ఇవి చేర్చుకున్నా%%% కీళ్లు కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. చేపల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి వాపుల్ని తగ్గిస్తాయి. సాల్మన్, సార్డిన్, ట్యూనాలాంటి చేపల్లో ఇవి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కీళ్ల నొప్పులూ తగ్గుతాయి. చేప వేపుడు బదులు, గ్రిల్డ్ చేపలు తినేందుకు ప్రయత్నించడం మంచిది. నీళ్లు కీళ్లలో ల్యూబ్రికెంట్‌లా పనిచేస్తాయి. అందుకే చలికాలంలో ఎక్కువ నీళ్లు తాగాలి. అలాగే సూప్‌లు, స్మూతీల్లాంటివి.. నీటి పాళ్లు ఎక్కువగా ఉండే క్యాబేజీ, క్యాలీ ఫ్లవర్, లెట్యూస్‌లాంటి కూరగాయలూ ఆహారంలో భాగం చేసుకోవాలి. కీళ్ల చుట్టూ ఉండే మృదులాస్థిలో భాగమైన కొలాజెన్ తయారీలో విటమిన్-సి కీలకంగా వ్యవహరిస్తుంది. దీనికి కూడా వాపుల్ని తగ్గించే (యాంటీ ఇన్‌ఫ్లమేటరీ) స్వభావం ఉంది. అందుకే కమలా, బత్తాయి, దానిమ్మ, కివీలాంటి పండ్లతో పాటు క్యాప్సికం, బ్రకోలీలాంటివి ఎక్కువగా తినాలి. వాల్‌నట్, పిస్తా, బాదంలాంటి గింజల్లో మంచి కొవ్వులు ఉంటాయి. ఇవి కీళ్లలో కందెనలా పనిచేస్తాయి. పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పులు, వాపుల్ని తగ్గిస్తాయి. అల్లంలో ఉండే జింజరోల్ కీళ్లు సులభంగా కదిలేందుకు సాయపడుతుందని ఇటీవలి ఓ అధ్యయనం వెల్లడించింది. వయసు రీత్యా వచ్చే నొప్పులు, అంతకు ముందే ఉండే కీళ్ల నొప్పుల్ని కూడా తగ్గించడంలో ఇది ఉపకరిస్తుంది.

## కళ్ల కింద ఏర్పడే డార్క్ సర్కిల్స్‌ను తగ్గించే అద్భుతమైన ఆయుర్వేద చిట్కా..!

ప్రస్తుత తరుణంలో చాలా మందికి డార్క్ సర్కిల్స్ అనేవి ఏర్పడుతున్నాయి. స్త్రీలే కాదు పురుషులు కూడా ఈ సమస్య బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే ఆఫీసుల్లో పని ఒత్తిడి అధికంగా ఉండడంతోపాటు రాత్రి సరిగ్గా నిద్రలేకపోవడం.. ఈ రెండింటినీ డార్క్ సర్కిల్స్ వచ్చేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే కళ్ల కింద నల్లని వలయాలు వస్తే చాలా మంది అనేక రకాల మార్గాలను ఇప్పటికే అనుసరించి ఉంటారు. ఖరీదైన చికిత్సలను కూడా ప్రయోగించి ఉంటారు. కానీ ఏవి వాడినా ఉపయోగం లేనట్టయితే ఇప్పుడు మేం చెప్పబోయే ఓ చిట్కాను పాటించండి. దీంతో కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తగ్గించుకోవచ్చు.

**రెండే రెండు పదార్థాలు చాలు..**

కేవలం రెండే రెండు పదార్థాలను ఉపయోగించి మీరు ఒక పేస్ట్‌ను తయారు చేయాల్సి ఉంటుంది. దీన్ని కళ్ల కింద అప్లై చేస్తే చాలు వారం రోజుల్లోనే కచ్చితంగా మీకు తేడా కనిపిస్తుంది. ఇక ఈ చిట్కాలో వాడే పదార్థాలు రెండు కూడా సహజసిద్ధమైనవే. అందువల్ల మీకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ భయం కూడా లేదు. ఇక ఈ చిట్కాకు ఏమేం పదార్థాలు కావాలో, దీన్ని ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**జాజికాయ..**

కళ్ల కింద నల్లని వలయాలను తగ్గించుకోవడం కోసం మీకు కేవలం రెండే రెండు పదార్థాలు అవసరం అవుతాయి. ఒకటి జాజికాయ, రెండు ఆముదం. ఎన్నో వేల ఏళ్ల నుంచే జాజికాయను ఆయుర్వేదంలో ఎంతో ముఖ్యంగా ఉపయోగిస్తున్నారు. జాజికాయలను ఆరోగ్యం కోసమే కాకుండా అందం కోసం కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్నారు. జాజికాయల్లో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. జాజికాయల్లో టానిన్స్ ఉంటాయి. ఇవి చర్మాన్ని బ్రైట్‌గా మారుస్తాయి. దీంతోపాటు డార్క్ సర్కిల్స్‌ను తగ్గిస్తాయి. అలాగే ముఖంపై ఉండే నల్లని మచ్చలను కూడా తొలగిస్తాయి.

## చందనం.. నూనెతోనే మంటలు

- **అపోహాలను నమ్మి ప్రచారం చేయద్దు**
- **ప్రమాదవశాత్తే విగ్రహానికి మంటలు అంటుకున్నయ్**
- **కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** కార్తీకమాసం సందర్భంగా విగ్రహానికి వేసిన చందనం, నూనెతోనే మంటలు వ్యాప్తి చెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని అమరేశ్వర ఆలయంలోని హనుమాన్ విగ్రహానికి మంటలు అంటుకున్న సంఘటనపై శుక్రవారం మాహదేవ్‌పూర్ సిఐ రామచందర్ రావు, ఎస్సై, పవన్ కుమార్‌తో కలిసి ఆయన విచారణ చేపట్టారు. అంబటిపల్లి గ్రామస్తులను, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులను, ఆలయ పూజారిని విచారించగా కార్తీక మాసం సందర్భంగా కుజదోష పూజను నిర్వహించిన అనంతరం భక్తులు హనుమాన్ విగ్రహానికి చందనం, నూనె పూసి తర్వాత ఎండు కుడుకలలో నూనె పోసి దీపం వెలిగించి హనుమాన్ విగ్రహం పాదాల వద్ద పెట్టి వెళ్ళినట్లు తెలిపారన్నారు. అయితే ప్రమాదవశాత్తు హనుమాన్ పాదాల వద్ద పెట్టిన కుడుకలోని దీపం అంటుకొని విగ్రహానికి రాసిన చందనం, నూనెల వల్ల మంటలు చెలరేగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందన్నారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మి ప్రచారం చేయవద్దని ఆయన ప్రజలను కోరారు. అలాగే ఈ సంఘటనపై పూర్తి సమాచారం నిమిత్తం దర్యాప్తు చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## టీలో వీటిని కలిపి తాగండి..
# ఎంతో మేలు చేస్తాయి..!

రోజూ ఉదయాన్నే చాలా మందికి టీ తాగడం అలవాటు ఉంటుంది. ఉదయాన్నే చల్లని వాతావరణంలో వేడిగా గొంతులోకి టీ వెళ్తుంటే వచ్చే మజాయే వేరు. చాలా మంది ఉదయం బెడ్ టీతోనే తమ రోజును ప్రారంభిస్తుంటారు. చాయ్ లవర్స్ చాలా మందే ఉంటారు. వీరు రోజుకు ఐదారు కప్పులను అలవోకగా తాగుతుంటారు. అయితే టీని తయారు చేసేటప్పుడు అందులో ఈ పదార్థాలను కలిపి అనంతరం తయారయ్యే టీని తాగితే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. టీ తయారీలో ఈ ఆహారాలను ఉపయోగించడం వల్ల టీని తాగితే ఇంకా ఎక్కువ లాభం ఉంటుంది. ఇక ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**అల్లం..**
మీరు తయారు చేసే టీలో అల్లం కలిపి వాడండి. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు కూడా అల్లంలో ఉంటాయి. ఈ క్రమంలోనే అల్లం కలిపిన చాయ్‌ని తాగితే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. గొంతు సమస్యలు తగ్గుతాయి. గొంతులో నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**యాలకులు..**
టీ తయారు చేసేటప్పుడు అందులో కొన్ని యాలకులను కలిపి టీ తయారు చేయండి. ఈ టీలో ఎన్నో ఎసెన్షియల్స్ ఉంటాయి. యాలకుల్లో ఎన్నో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా యాలకుల్లో ఉండే రైబోఫ్లేవిన్, నియాసిన్‌లతో నోటి సమస్యలు తగ్గుతాయి. నోట్లో పుండ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ టీ చక్కని వాసనను కలిగి ఉండడమే కాదు జీర్ణశక్తిని సైతం పెంచుతుంది. అలాగే అసిడిటీని కూడా తగ్గిస్తుంది.

**దాల్చిన చెక్క..**
టీ తయారు చేసే సమయంలో అందులో దాల్చిన చెక్కను వేసి కూడా టీ పెట్టుకోవచ్చు. దాల్చిన చెక్కలో సినమాల్డిహైడ్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి. అలాగే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. మీరు తయారు చేసే టీ లో తులసి ఆకులను వేసి కూడా టీ పెట్టుకోవచ్చు. తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఈ ఆకుల్లో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. తులసి ఆకులు వేసి తయారు చేసిన టీని తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

# చలికాలంలో రోజూ గుప్పెడు పల్లీలను తినడం మరిచిపోకండి..



చలికాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే శరీరంలో వేడిని పుట్టించే ఆహారాలను తీసుకుంటుంటారు. దీంతోపాటు ఉన్ని దుస్తులను కూడా ధరిస్తుంటారు. అయితే కొన్ని రకాల ఆహారాలను మాత్రం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాదు, మనకు ఈ సీజన్‌లో అవసరం అయిన పోషణను అందిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇక చలికాలంలో తినాల్సిన అతి ముఖ్యమైన ఆహారాల్లో పల్లీలు కూడా ఒకటి. పల్లీలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. కానీ వీటిని ఈ సీజన్‌లో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పల్లీలను చలికాలంలో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది.


**బద్ధకం..**
చాలా మంది చలికాలంలో బద్ధకంగా ఉంటారు. పనిచేయాలంటే ఉత్సాహం ఉండదు. అలాంటప్పుడు కాసిన్ని పల్లీలను తినాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పల్లీలను ఉడకబెట్టి తింటే రోజంతటికీ కావల్సిన శక్తి, పోషకాలు లభిస్తాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి ఉండవు. కనుక పల్లీలను చలికాలం తింటే బద్ధకాన్ని పోగొట్టుకోవచ్చు. పల్లీలను తినడం వల్ల మనకు విటమిన్ ఇ లభిస్తుంది. ఇది మన శరీరంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. చలికాలంలో మనకు సహజంగానే దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ పల్లీలను రోజూ గుప్పెడు తింటే ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి సైతం పల్లీలు ఎంతో మేలు చేస్తాయి.


**చర్మ సంరక్షణకు..**
చలికాలంలో మన చర్మం పగులుతుంది. కానీ పల్లీలను తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. చర్మం పగలకుండా నిరోధించవచ్చు. పల్లీలలో ఉండే విటమిన్ ఇ చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది చలికాలంలో చర్మాన్ని తేమగా ఉంచుతుంది. దీంతో చర్మం మృదువుగా మారి పగలకుండా ఉంటుంది. చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మంలో సహజసిద్ధమైన కాంతి పెరుగుతుంది. పల్లీలలో మన శరీరానికి ఎంతో అవసరం అయిన మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్ ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు పల్లీలను తింటుంటే త్వరగా కోలుకోవచ్చు.

**నిద్రలేమి..**
పల్లీలను తినడం వల్ల మన శరీరంలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ రిలీజ్ అవుతుంది. ఇది మన మూడ్‌ను మారుస్తుంది. దీంతో మనం ఉత్సాహంగా ఉంటాం. చురుగ్గా పనిచేస్తాం. చలికాలంలో వచ్చే బద్ధకం పోతుంది. అలాగే మూడ్ మారి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీని వల్ల రాత్రి పూట చక్కగా నిద్రపడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు.

**శరీరం వెచ్చగా..**
పల్లీలను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అందువల్ల పల్లీలను మనం ఈ సీజన్‌లో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. పల్లీలను తింటే రక్తంలోని షుగర్ స్థాయిలు కూడా తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం. ఇలా పల్లీలను చలికాలంలో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. కనుక వీటిని ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి.

# గుండెలు గెలుస్తున్న.. బాల్డ్ బ్యూటీస్





గుండుతో ఉన్న ఆడపిల్లల ఫొటోలు ఇటీవల సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. 'బాల్డ్ బ్యూటీ' పేరిట నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఈ ఫొటోలు బోల్డ్ బ్యూటీల చిత్రాలకు మించి లైక్‌లు అందుకుంటున్నాయి. అసలు వీళ్లంతా ఎవరు%% ఎందుకిలా గుండుతో కనిపిస్తున్నారన్నది తప్పకుండా కుతూహలాన్ని కలిగించే అంశమే. కాస్త లోతులకు వెళ్తే వీళ్లంతా తమలాంటి తోటి మనుషులకు మానసికంగా దన్ను ఇచ్చే పనిచేస్తున్నారని అర్థం అవుతుంది. క్యాన్సర్‌తో పోరాడుతూ జుట్టును పోగొట్టుకున్న ఆడవాళ్లకు ఆత్మస్థైర్యాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తుంది. వేల ముఖాల్లో చిరునవ్వులు తీసుకొచ్చేలా వీళ్లందరినీ ఒక్క తాటి మీదకు తీసుకొస్తున్న ఆ సోషల్ మీడియా వేదికల వెనకున్న వ్యక్తుల గురించి తెలుసుకోవడం ఈ ఫొటోలకు మించి ఆసక్తికర అంశం. జుట్టు మనిషి ఉనికిలో భాగం. అందానికి అలంకారం. కానీ క్యాన్సర్‌లాంటి అతిపెద్ద ఆపదలు వచ్చిన వాళ్లకు అనుకోని పరిస్థితుల్లో జుట్టంతా రాలిపోతుంది. రూపురేఖలు వికారంగా తోస్తాయి. అలాంటి మహిళల కోసం తమ జుట్టును ఇచ్చి మానవత్వపు మొక్కు చెల్లించుకుంటున్నారు మనసున్న మనుషులు. ట్విటర్ హ్యాండిల్స్‌లో ఈ తాలూకు చిత్రాలను మనం పెద్దసంఖ్యలో చూడొచ్చు. తోటివాళ్ల కష్టాన్ని పోగొట్టాలన్న తపనకు మించిన అందం మరోటి లేదంటూ ఇవి జనంలో అవగాహనను పెంపొందిస్తున్నాయి. ఒకరి నుంచి మరొకరు స్ఫూర్తి పొందేలా దాతల చిత్రాలను సోషల్ మీడియా వేదికగా పంచుతున్నాయి. ఫలితం అద్భుతం. గుండు కూడా అందమే అనేంతగా వెంట్రుకలు దానమిచ్చేవారి ఆలోచనా విధానం మారిపోయింది. ఇలాంటి విలువైన ఆలోచన, ఆచరణల వెనకున్న సంగతులు వాళ్ల మాటల్లోనే%%

**ధైర్యం ఇవ్వాలనే..**
'అందం ఆత్మవిశ్వాసాన్నిచ్చే అంశం'. 'అందం అనేది అచ్చంగా మనసుకు సంబంధించిన అంశం నిజానికి ఈ రెండూ నిజమైనవే. ఒక రకంగా చెప్పాలంటే ఈ రెండు కోణాలకూ మధ్య మేం వారధిగా పనిచేస్తున్నాం. సాధారణంగా అందంగా కనిపించినప్పుడు ఆడవాళ్లు ఎక్కువ ఆత్మవిశ్వాసంతో ఉంటారు. కానీ, క్యాన్సర్‌లాంటి రోగాల చికిత్సలో భాగంగా కీమోథెరపీ తీసుకున్నప్పుడు వాళ్ల జుట్టు మొత్తం రాలిపోతుంది. దాంతో తమను తాము అద్దంలో చూసుకోవడానికి కూడా భయపడతారు. ఇలాంటి వాళ్లకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చి, వాళ్లను సాధారణ వ్యక్తులలాగే కనిపించేలా చేసేందుకు మేం జుట్టును దానంగా అడుగుతుంటాం. అది కూడా మెడదాకా కత్తిరించుకోవడం కాకుండా గుండు చేయించుకుని జుట్టు ఇవ్వగలరా అంటే మొత్తం జుట్టూ ఇవ్వగలరా అని అడుగుతున్నాం. చిన్నాపెద్దా అని తేడా లేకుండా చాలామంది ముందుకొస్తున్నారు. ఇలా వెంట్రుకలు ఇవ్వడం అంటే కేవలం సాయపడటమే కాదు, గుండుతో కనిపించడం సాధారణమైన విషయంగానే తీసుకోవాలన్న సందేశం కూడా దాగి ఉంటుంది. 2020లో బాల్డ్ బ్యూటీ ఇండియా ఇన్‌స్టా హ్యాండిల్‌ను ప్రారంభించడం వెనుక ఉన్న ఉద్దేశం అదే. భారతదేశ వ్యాప్తంగా ఉన్న దాతల నుంచి మేం జుట్టును సేకరించి, విగ్‌లు తయారు చేయడానికి పంపుతాం. ఇందుకోసం ఆయా రాష్ట్రాల్లో మాలాంటి ఉద్దేశాలు కలిగిన సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. మేం నేరుగా కూడా 500 మందికిపైగా దాతల నుంచి 'నేను ఒక హెయిర్ ట్రస్టైలిస్ట్‌ని. మొదట్లో లాక్మీ, జావేద్‌హబీబ్ లాంటి సంస్థల్లో పనిచేశాను. హెయిర్‌కట్ చేసేప్పుడు ఎంతో జుట్టు వృథాగా పోయేది. అయితే దాన్ని ఏదైనా ఒక మంచి విషయం కోసం ఉపయోగిస్తే బాగుంటుంది కదా అనే ఆలోచన వచ్చింది. అలా, 2019లో 'హైదరాబాద్ హెయిర్ డొనేషన్ ఫర్ క్యాన్సర్ పేషెంట్స్' పేరుతో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించా. ఫేస్‌బుక్, టిక్‌టాక్‌లాంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా నా ఆలోచనను నలుగురితో పంచుకున్నా. నా దగ్గర హెయిర్‌కట్‌కి వచ్చిన కస్టమర్లకూ వెంట్రుకల దానం గురించి చెప్పా. తొలుత జుట్టును సేకరించి ముంబయిలోని ఓ సంస్థకు పంపేవాళ్లం. వాళ్లే విగ్‌లు కుట్టి పంచేవారు. కొవిడ్ సమయంలో మన తెలుగమ్మాయికి విగ్ అడిగినప్పుడు దొరకకపోవడంతో, అసలు మనమే ఆ పని కూడా చేస్తే బాగుంటుంది కదా అన్న ఆలోచన వచ్చింది. చాలా కష్టపడి ఇక్కడే విగ్‌లు తయారు చేసే ఓ సంస్థను సంప్రదించి తొలి విగ్ చేయించి ఆ పాపకు ఇచ్చాం. ఇక, తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం రాలేదు. ఒక్క మా ఫౌండేషన్ ద్వారానే 2 వేల హెయిర్ డొనేషన్లు తీసుకున్నాం. అవి కాక బాల్డ్‌బ్యూటీలాంటి సంస్థల నుంచి వచ్చిన వెంట్రుకలనూ సేకరించి విగ్గులను తయారు చేస్తున్నాం. ఈ నాలుగేండ్లలో 1,000 మంది పేద రోగులకు ఉచితంగా విగ్గులు అందించాం. ఏండ్ల పాప నుంచి 70 ఏండ్ల పెద్దవాళ్ల దాకా మాకు దానం ఇచ్చిన వాళ్లలో ఉన్నారు. క్యాన్సర్‌తో చనిపోయిన ఒకాయనకు కూతురే అంత్యక్రియలు చేసింది. అంత్యక్రియల కోసం ఆమె గుండు చేయించుకున్నప్పుడు మా ఫౌండేషన్‌కే దానం ఇచ్చింది. కొందరు దేవుడి మొక్కులు ఉన్న వాళ్లు కూడా మా దగ్గర గుండు చేయించుకుని దానం చేస్తున్నారు. నిజానికి మానవత్వానికి మించిన మంచి పని ఇంకేం ఉంటుంది చెప్పండి. మాది ఒకప్పుడు దిగువ మధ్య తరగతి కుటుంబం. పేదరికం నుంచి వచ్చిన నేను కాస్త సౌకర్యవంతమైన జీవితాన్ని అందుకునే దాకా ఏదిగాక పేదవారికి ఏదైనా చేయాలన్న ఆలోచన కలిగింది. ప్రస్తుతం జుట్టు సేకరించడం, విగ్‌లు కుట్టించడం, పంచడం లాంటి పనులకు అయ్యే ఖర్చంతా నా చేతి నుంచే భరిస్తున్నా. హీరో రవితేజ గారి ఉస్తాద్ షోకి వెళ్లినప్పుడు వచ్చిన డబ్బు కూడా ఈ పనికి కొంత సాయమైంది. ఇక మా పేజీ 'హైదరాబాద్ హెయిర్ డొనేషన్ 99'ద్వారా ఎవరైనా జుట్టు దానమిచ్చేందుకు ముందుకు రావచ్చు. 96664 06586 నంబరును సంప్రదించవచ్చు. అలాగే పేదలు ఎవరైనా ఉచితంగా విగ్ పొందడానికి కూడా ఈ నంబరుకు కాల్ చేయొచ్చు. కనీసం పన్నెండు అంగుళాల పొడవైన జుట్టు ఉన్నవాళ్లు దానం చేయొచ్చు. గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెరిగింది. జుట్టు దానం ఇవ్వడానికి చాలామంది ముందుకొస్తున్నారు. అది సంతోషకరమే అయినా, దానికన్నా ఎక్కువ సంఖ్యలో విగ్‌లు కావాలని అభ్యర్థనలు ఉన్నాయి.

# దారులపై ధాన్యం... ప్రమాదాలకు ఆస్కారం..

- ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న వైనం
- అధికారుల హెచ్చరికలు లెక్కచేయని రైతులు
- రహదారులపై, గ్రామాలలో ప్రధాన రోడ్లపై ధాన్యం యదేచ్ఛగా ఆరబోత
- నిత్యం ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు
- రైతులు రహదారులపై ధాన్యం ఆరబెట్టవద్దు...
- అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్



**కోదాడ, నవంబర్ 22 (నినాదం న్యూస్):**
ప్రమాదాలు ఎక్కడి నుండి వస్తాయో ఎవరికి ఏమి జరుగుతుందో ఎవరు ఉహించరు. కాని రోడ్డు ప్రమాదాలు మాత్రం మన అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల సంభవిస్తాయన్న విషయం మాత్రం జగమెరిగిన సత్యం. రోడ్డు ప్రమాదంలకు శతకోటి కారణాలుండగా ఇటీవల సంభవిస్తున్న ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్లపై ధాన్యం కుప్పలుగా పోసి ఎండబెట్టడమే వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం. అనంతగిరి మండలం కేంద్రం నుండి అమీనాబాద్, త్రిపురవరం మీదుగా వల్లాపురం వెళ్లే ప్రధాన రహదారిపై అడుగడుగునా ధాన్యం కుప్పలు ఆరబోశారు. రైతులు కష్టపడి తమ పంట పొలాలలో పండించిన దాన్యాన్ని రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ అరబోస్తు రాత్రి వేళ కుప్పగా చేస్తుండడంతో అవి గమనించని వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు భాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. సీసీ, తారు రోడ్లు నున్నగా ఉండడంతో రోడ్డును రైతులు పంటల నూర్పిళ్లకు ఉపయోగించు కోవడం అలాగే ధాన్యాన్ని అక్కడే ఆరబోసుకోవడం గమనార్హం. దీనికి తోడు ధాన్యం కుప్పలపై కప్పే నల్లటి పట్టా కప్పి ఉంచుతున్నారు. రాత్రి వేళల్లో కన్పించక హరులు ప్రమాదాలకు గరయ్యే ఆస్కారం ఉంది. ముఖ్యంగా హనదారులు అధికంగా ప్రమాదాల భారిన పడుచున్నారని పలువురు తెలిపారు. ఇక ధాన్యం ఆరబోయడంతో రోడ్లపై వాహణధారులు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారని, అలాగే ప్రమాదాల భారినపడి ప్రాణాలను సైతం కోల్పోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని పలు గ్రామాల ప్రజలు తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఇంత జరుగుచున్న పంట నూర్పిల్ల కోసం రోడ్డు ఆక్రమణలపై సంభందిత అధికారులు గాని లేదా ప్రభుత్వంగాని ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరి ధాన్యం ఆరబోయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తమ ఆక్రందనను వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి**

రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాత్రి సమయాల్లో రోడ్లపై ధాన్యం కుప్పలు కనపడక ప్రమాదాలు జరుగుచున్నాయని, రైతులు వడ్లను కల్లాల్లోనే ఎండబోసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసుకోవడంతో పగలు, రాత్రి వాహనాలపై వెళ్లే వాహనదారులు ప్రమాదవశాత్తు జారిపడి రోడ్డు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇతరుల ప్రాణాలు ప్రమాధంలో పడకుండా రైతులు భాధ్యతతో వ్యవహరించాలని, చట్టాన్ని అతిక్రమించి రోడ్ల పై ధాన్యాన్ని ఆరబోతలతో రోడ్డు ప్రమాదం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. . ఇప్పటికే రైతులకు ప్రభుత్వం ఎన్నో సదుపాయాలను ఏర్పాటు చేసినను, రైతులు చట్ట విరుద్ధంగా రోడ్లపై వడ్లు అరబోస్తు ప్రమాదాలకు కారణమై అమాయకుల ప్రాణాలను ప్రమాదపుటంచులకు నెట్టే చర్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### రైతులు సహకరించాలి రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టవద్దు...

**- అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్..**



రోడ్ల పైన ధాన్యాన్ని ఆరబెట్టడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటుందని రాత్రి పగలు ప్రయాణాలు జరుగుతూ వుంటాయి కుప్పలుగా రోడ్లకు ఇరువైపులా ధాన్యం ఉండడంవల్ల ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంటుందని, దీనివల్ల ప్రమాదాలు జరిగి మరణించే అవకాశం ఉన్నందున అనంతగిరి మండలం రైతులు ఎవరూ కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్ట వద్దు. ధాన్యాన్ని తమ పొలాలలో ఆరబెట్టుకోవాలి అని లేదా ధాన్యం కేంద్రాల వద్దకు తరలించాలని సూచించారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులను ఇబ్బందులకు గురి చేయవద్దు. ఎందుకంటే ప్రాణం చాలా విలువైనది. ఎవరైనా ప్రమాదానికి గురై మరణిస్తే వారి కుటుంబం ఇబ్బందులు పడుతుంది.రోడ్లపై ధాన్యాన్ని ఉంచిన రైతులు త్వరగా ఖాళీ చేయాలని హెచ్చరించారు. రైతులు అందరూ సహకరించాలని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



## అయ్యప్ప మాలదారులకు అన్నదానం

**చౌటుప్పల్, నవంబర్ 22 నినాదం న్యూస్**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మలధారులకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు పబ్బు రాజుగౌడ్ - అరుణ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బత్తుల విప్లవ్ గౌడ్ - వాణి దంపతులు శుక్రవారం అన్నదానం చేశారు. అనంతరం అన్నదాతను అయ్యప్ప మహదారులు శాలువాతో సత్కరించారు. వారి కుటుంబానికి అష్ట అయిూశ్వార్యలు, ఆయిూరు ఆరోగ్యాలు ప్రసాదించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సందగళ్ళ సతీశ్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్, దేప రాజు ముదిరాజ్, తొర్పునూరి రవి గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, చింతకింది గణేష్ గౌడ్, అన్నదానం నిర్వకులు తొర్పునురి నర్సిహ్మా గౌడ్, సన్నిధానం గురుస్వాములు చెవగొని మహేష్ గౌడ్, ఐతగొని శ్రీను గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు, మరగొని గణేష్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, మేకల అనిల్, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్ గౌడ్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్ రెడ్డి, శివ, చెవగోని శ్రవణ్, శ్రీకాంత్, గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పురోహితుల సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన



**కారేపల్లి నవంబర్ 22 నినాదం న్యూస్**
అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కారపేల్లి మండలం బీక్యాతండా మామిడితోటలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారేపల్లి, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, ఇల్లందు మండలాలకు చెందిన అర్చక కుటుంబాలు వన సమారాధనలో పాల్గని ఉత్సహంగా గడిపారు. అటల పాటలతో సందడి చేశారు. ఈసందర్భంగా పురోహిత సంఘం నాయకులు కొత్తలంక కైలాస శర్మ మాట్లాడుతూ అర్చక, పురోహితులు ఐక్యతకు ఇలాంటి సమారాధనలు ఎంతో ఉపయుక్తమన్నారు. అనంతరం బీక్యాతండా గ్రామ పెద్ద ధార్మిక కార్యాలు నిర్వహిస్తున్న అజ్మీర బిచ్చానాయక్ దంపతులను అర్చకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఈశ్వర శాస్త్రీ, కొండపల్లి శ్రీనివాస్, సురేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంలో గాయపడిన యువకునికి

## తోట జనార్ధన్ ఆర్థిక సాయం

**కాటారం నవంబర్ 22 నినాదం న్యూస్**
కాటారం మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పున్నం సతీష్‌ను కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ పరామర్శించారు. ప్రమాద వివరాలను తెలుసుకొని, ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎంపిటిసి వెంట బిఆర్ఎస్ నాయకులు పసుల శంకర్, ఇప్పలపల్లి దేవేందర్, పైడాకుల మహేందర్, మానెం రాజబాబు, పున్నం మహేష్, రాహుల్ తదితరులు ఉన్నారు.



# రిస్క్రీనింగ్ పరీక్షలు వంద శాతం చేయాలి

**- డిఎంహెచ్ఓ గోపాలరావు**

**ములుగు ప్రతినిధి (నినాదం):**
బీపీ షుగర్ మూడో విడత రిస్క్రినింగ్ పరీక్షలు గ్రామాల్లో వందశాతం నిర్వహించాలని డీఎంహెచ్వో గోపాలరావు సూచించారు. శుక్రవారం ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దేవ నగర్, ములుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లను ఆయన తనిఖీ చేశారు. నిర్ధారనైన బీపీ షుగర్ రోగులకు మందుల పంపిణీ ఆశాల ద్వారా అందించాలని తెలిపారు. ఉప కేంద్రాలలో గర్భిణీ స్త్రీల క్లినిక్లను నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చేసే నాలుగు చెకప్‌లు ,సాధారణ కాన్పుల ప్రయోజనాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నే ప్రసూతి చేసుకోవాలని, డెలివరీ అయిన వెంటనే బిడ్డకు మురుపాలు మరియు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను కూడా గర్భిణీ స్త్రీలకు తెలియజెప్పాలని సిబ్బందికి వివరించారు.

అటు తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లలో ఓ.పి సేవలు పెరగాలని తెలుపుతూ, వారి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్. రణధీర్ ఇన్చార్జ మీడియా ఆఫీసర్ సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. పూర్ణ సంపత్ రావు ఆరోగ్య విస్తరణ అధికారి. సురేష్ బాబు పాల్గొన్నారు.



## వైభవంగా అయ్యప్ప భజన సంకీర్తన

**ఆళ్లపల్లి నవంబర్ 22 నినాదం న్యూస్**

మండల పరిధిలోని మర్కోడు పరిధిలో గల జిన్నెలగూడెం గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి భజన సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ముందస్తుగా కన్యస్వామి అంబోజు నవీన్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తజనం, అయ్యప్ప దీక్ష దారులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ మేరకు అయ్యప్ప దీక్ష దారులు శ్రీ హరిహరసత అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాలు గురు స్వాములు రణం మల్లికార్జున్, తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించి అయ్యప్ప భజన సంకీర్తనలతో గ్రామస్తులు తరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు మన్యం సుబ్బారావు, తాళ్లపల్లి కృష్ణాహరి, కోనేటి వీరభద్ర చారి, యాసారపు శ్రీను, లక్ష్మీ ప్రసన్న జ్యువెలరీ దయాకర్, ఈశ్వరోజు సద్గుణచారి, కొమరం సుధాకర్,పాయం కోటేష్, బుడిగం యాకన్న, ఆరెళ్ళ వేణు, అంబోజు నవీన్, భరత్, కిరణ్, రామ్ చరణ్, సాయికిరణ్, కీసరి లాలు, చిరంజీవి, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**- బోయ రామచందర్**



**చౌటుప్పల్, నవంబర్22 (నినాదం న్యూస్)**

నెల 23న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించ తలపెట్టిన మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ పిలుపు నిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనానికి మాదిగ మేధావులు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి, చౌటుప్పల మండలం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ములుగు ప్రతినిధి, (నినాదం):**

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఊకే రమేష్ (36) మృతి చెందగా ఆయన కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంత్రి జిల్లా ఇంచార్జ్జీ అదనపు కలెక్టర్ సంపత్‌రావు, పరామర్శించారు. ఏటూరునాగారం సామాజిక వైద్యశాల మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి పంచాయతీ కార్యదర్శి ఊకే రమేష్ కుటుంబానికి ప్రభుత్వపరంగా సాయం అందిస్తామని తెలిపారు. ఆయన వెంట తదితరులు ఉన్నారు.

## గృహజ్యోతి సబ్సిడీ కోసం వెళ్ళిన రైతుకు షాక్

**- ఆన్లైన్‌లో అసలు కుటుంబ వివరాలు మాయం**

**- ప్రభుత్వ పథకాలకు దూరమవనున్న కుటుంబం**

**పినపాక, నవంబర్ 22 (నినాదం న్యూస్):**



పినపాక మండలానికి చెందిన రైతు గృహజ్యోతి సబ్సిడీ కోసం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఆన్లైన్‌లో అసలు కుటుంబ వివరాలు లేకపోవడంతో ఆశ్చర్యానికి గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... పినపాక మండల పరిదిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన బత్తుల చిన లక్ష్మీనారాయణ శుక్రవారం నాడు తన గృహావినియోగానికి సంబంధించిన సబ్సిడీ కోసం ప్రజాపాలన దరఖాస్తు రసీదుతో మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాడు. ప్రజాపాలన దరఖాస్తు రశీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో వివరాల కోసం తనిఖీ చేసిన అధికారులు అసలు కుటుంబ వివరాలే(ఆన్లైన్ చేయలేదు) నమోదు కాలేదని తెలియపరిచారు. ఆన్లైన్ చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ఆ కుటుంబం దూరమవ్వనుంది. ప్రజాపాలన దరఖాస్తు రశీదు ఇచ్చి ఆన్లైన్‌లో నమో దు చేయకపోవడం వల్ల ఓ కుటుంబం ప్రభుత్వ పథకాలకు దూరమవుతోంది. రశీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమే అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మరలా ప్రభుత్వం నుండి కొత్తగా ప్రజాపాలన దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చేవరకు వేచి చూడాల్సిందేనని సంబంధిత అధికారులు బాధితునికి తెలియజేసినట్టు తెలియవస్తుంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు కోరుతున్నాడు.

# కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- సర్వే రికార్డులను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచన**



**డోర్నకల్ /మరిపెడ నవంబర్ 22(నినాదం న్యూస్ )** మహబూబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండలం లోని తండా ధర్మారం, పురుషోత్తమాయ గూడెం, అబ్బాయిపాలెంలలో ధాన్యం కొను గోలు కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు.

రోజువారి ధాన్యం కొనుగోలు, రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాల న్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం కేంద్రా లను నిర్వహించాలని,అన్ని వసతులు సౌక ర్యాలు కల్పించాలన్నారు. మరిపెడ ఎంపీడీవో కార్యాలయం,మోడల్ స్కూల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్,చిన్న గూడూరు మండల కేంద్రంలోని సెంట్ ఆగస్టిన్ స్కూల్ లలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రికార్డుల డాటా ఎంట్రీని పరిశీలించారు.ఇప్పటికే శిక్షణ పొందిన డాటా ఎంట్రీ ఆపరేటర్స్ ద్వారా ఎంట్రీ జరుగుతుం దని, క్షేత్రస్థాయిలో స్వీకరించిన వివరాల నమోదును ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టం గా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో పురుషోత్తం, మరిపెడ అగ్రికల్చర్ ఏవో వీర సింగ్, తహసిల్దార్ సైదులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు తదితరులు ఉన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**



**కోదాడ, నవంబర్ 21 (నినాదం న్యూస్):**

యువత వ్యాపార రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని, పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆధ్యా జ్యుయిలరీ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు కాసాని శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అనంతరం యువతను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ..ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువుకై వేచి చూస్తూ సమయం వృధా చేసుకోకుండాయువత తమకున్న నైపుణ్యాన్ని బట్టి స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. వ్యాపార రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకొని జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అదనపు కలెక్టర్ తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 22 నినాదం న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని కొత్తపల్లి, ఎఎంసి కాటారం రేకులగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అకస్మాత్తుగా తనిఖీ చేసిన చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను రైతుల నుండి ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని ఆదేశించారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగ్ చేయబడిన రైస్ మిల్స్‌కు తక్షణమే తరలించాలని ఆదేశించారు. అధికారులు, కొనుగోలు. కేంద్రాల ఇన్‌చార్జ్‌లు ఈ సూచనలను పక్కాగా పాటించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు నిర్వహణ, ప్యాడి క్లీనింగ్ యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వం సంబరాలు.. సిగ్గుచేటు

**- దూడల భిక్షం గౌడ్**

**చౌటుప్పల్, నవంబర్ 22(నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంవత్సర సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటని బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బిజెపి ముఖ్య నాయకులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దూడల భిక్షం గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు, 66వాగ్దానాలు, 420బూటకం మాటలతో అధికారంలోకి వచ్చారని, 100 రోజులలో పూర్తి చేస్తానన్న సంక్షేమ పథకాలు 6గ్యారంటీలు 365రోజులు పూర్తయిన అమలు చేయలేదని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారని ఆరోపించారు. ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలను దారి మళ్ళించడం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. హైదరాబాద్ లో ఇండ్లను కూల్చి వేయటం, మూసి నది ప్రక్షాళన పేరుతో దోపిడి చేయటం, ప్రజలను మభ్యపెట్టి అసమర్ధతను కప్పిపుచ్చుకోవటం తప్ప సాధించింది ఏమీ లేదని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళలకు రూ.2500, రైతులకు రైతుబంధు, రూ.500ల బోనస్, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీ ఇస్తున్న హామీ, పేదింటి పెళ్లిళ్ళకు తులం బంగారం, రూ.1లక్ష ఎక్కడ అని ప్రశ్నించారు. నీలాగే కేసీఆర్ నియంతగా అహంకారంతో మాట్లాడి కనుమరుగై ఫామ్ హౌస్ లో పడుకున్నాడన్నారు. ఓ అసమర్థ, అసభ్య పదజాల రేవంత్ డిసెంబర్ మొదటి వారం నుంచి బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అసమర్థ పాలనను, దోపిడి విధానాన్ని, బ్లాక్ మెయిల్ రాజకీయాలు ఎండ కట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రతి మండలంలో కాంగ్రెస్ అవినీతి అసమర్థత, సంవత్సర పాలనను ఎండగట్టడానికి బిజెపి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం యాదవ్, కైరంకొండ అశోక్, ఊడుగు యాదయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, పబ్బు వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి

# అగమ్యగోచరంగా మారింది

- బోనస్ మాట బోగస్ అయింది మద్దతు ధర కూడా రావట్లేదు
- రైతులను పక్కనపెట్టి జిల్లాలో ఆదిపత్యం కోసం బిజీగా ఉన్నారు
- ఖమ్మం మార్కెట్‌ను సందర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల, పువ్వాడ



**ఖమ్మం, నవంబర్22( నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, కెసిఆర్ ని కాదని కాంగ్రెస్ ను నమ్ముకున్నందుకు అన్ని వర్గాల వారు తలలు పట్టుకున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం మాజీ మంత్రులు పువ్వాడఅజయ్ కుమార్, గంగుల కమలాకర్ తో కలిసి ఖమ్మం నగర పరిధిలో ఉన్న మిర్చి యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అధికారులు ఇస్తారా లేదా విషయాన్ని అక్కడ ఉన్న రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందించకుండా కాలక్షేపం చేస్తున్నారని ఆయన అన్నారు. 6500 రూపాయలు కూడ మద్దతు ధర పత్తికి రాలేదు. పత్తి ప్రతి క్వింటాకు రైతుకు 1500 నష్టం వాటిల్లుతుంది లక్షా ఇరవై వేల మెట్రిక్ టన్నులు కూడా పత్తి కొనలేదు. కాగా అట్టిపత్తి మొత్తం దళారులకే పోతుంది ని విమర్శించారు. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం కుట్రలు చేయడం తప్ప కాంగ్రెస్ చేసింది జీరోని అన్నారు. వరి,పత్తి పంట దళారుల పాలు అవుతుంది ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. రైతు బంధు, రుణమాఫీ, మద్దతు ధర లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఈ ప్రభుత్వానికి చీమ కొట్టినట్టుగా లేదని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పత్తికి గరిష్టంగా 11 వేలు కనిష్టంగా 9 వేలు ధర పలికిందిని కానీ ఇప్పుడు ఎందుకు ధర తగ్గిందని అన్నారు. పత్తి రైతులకు మద్దతు ధర రావాలి 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాంఅన్నారు. సిసిఐ రైతుల దగ్గర కొనట్లేదు దళారుల దగ్గర కొంటున్నారని అన్నారు. మిర్చి కి 13 వేలు కూడా రాటల్లేదు,కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు చేతలు గడప దాటల్లేదుని అన్నారు. కాగా జిల్లలో 3 మంత్రులు ఉన్నారు వారి ఆధిపత్యం కోసం బాగా బిజీ అయి, ప్రజా సమస్యలను గాలి కొదిలి గొప్పలుకు పోతున్నారని అన్నారు.

**సన్నాలకు బోనస్ కూడా ఇవ్వట్లేదు:**

ఖమ్మం జిల్లాలో సన్నాలు 4 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం పండింది,కానీ ఒక్క రైతుకు అయినా బోనస్ ఇచ్చారా అని మంత్రి రిక్వెస్టిం చారు. ఈ మొత్తం దళారులు కొంటున్నారుని అన్నారు. తెలంగాణలోని రైతన్నలు కష్టపడి పండించిన పంటలను ఆంధ్రా దళారులు వరి ధాన్యం కొనుక్కొం టున్నారుని అన్నారు. మంత్రి రైతుకు అందించవలసిన మద్దతు ధర విషయంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వాళ్ళ కమిషనర్ మాటలకే తేడా ఉందిని మాజీ మంత్రి హరీష్ రావు చమత్కరించారు.

హరీష్ రావు వెంట ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు, మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా, మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

### లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్

**హైదరాబాద్:**ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపూర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

## అమెరికాలో హైదరాబాద్ యువకుడి మృతి

హైదరాబాద్: అగ్రరాజ్యం అమెరికాలో చదువులు, ఉద్యోగాల కోసం భారత్ నుంచి ఏటా వేల మంది వెళ్తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు. ఇటీవల అమెరికా విడుదల చేసిన జాబితా ప్రకారం ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీల్లో భారతీయ విద్యార్థులే అధికంగా ఉన్నారు. దీనిని బట్టి భారతీయులు ఏస్థాయిలో అగ్రరాజ్యం బాట పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక అమెరికా వెళ్లిన వారు అక్కడ వేర్వేరు కారణాలతో మరణిస్తున్నారు. కొందరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతుండగా, కొందరు వాటర్ ఫాల్స్‌లో పడి మృతిచెందారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా మరో భారతీయుడు అమెరికాలో మృతిచెందాడు. గన్ మిస్‌ఫైర్ కావడంతో ఈ ఘటన జరిగింది.అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో తెలంగాణలోని ఉప్పల్‌కు చెందిన విద్యార్థి అరుణ్ రెడ్డి(23) ఉంటున్నాడు. నవంబర్ 13న అతని పుట్టిన రోజు. అదే రోజు అతను తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్ శుభ్రం చేస్తుండగా మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో అరుణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవు తున్నారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. బీబీనగర్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి పాల్వాయి సుదర్శన్‌రెడ్డి దీప దంపతులు ఉప్పల్ బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక్కగానొక్క కొడుకు అరుణ్‌రెడ్డి(24) ఉన్నాడు. గతేడాది డిసెంబర్‌లో అమెరికాలోని జార్జియా స్టేట్ అట్లాంటా పట్టణంలోని కెనిస్సా యూనివర్సిటీలో ఎంఎస్ చదివేందుకు వెళ్లాడు. నవంబర్ 13న తన స్నేహితుల మధ్యనే పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నాడు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు అరుణ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే రోజు ఉదయం 10 గంటలకు తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్‌ను శుభ్రం చేయడం ప్రారంభించాడు. ఈ సమయంలో మిస్‌ఫైర్ అయింది. దీంతో తూటా అరుణ్ ఛాతీలో నుంచి దూసుకెళ్లింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

# అక్క చెల్లెలును నమ్మించి మోసగించిన రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ రాకతో సంక్షేమ పథకాల్లో మార్పు - ఏడాదిలోపే కెసిఆర్‌ను కోరుకుంటున్న జనం

**ఖమ్మం, నవంబర్22( నినాదం న్యూస్):** ఖమ్మం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు గారు మాట్లాడుతూ: మార్పు తెస్తామని ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను మాయం చేసిన మార్పు తెచ్చిందని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు. శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు కాంగ్రెస్ వారి పాలనలో ఏం కోల్పోయారని అడుగుతున్నాడని, కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు పోయిందని, బతుకమ్మ చీరలు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషియన్ కిట్, బీసీ, దళిత, మైనార్టీ బంధు ఆగిపోయాయన్నారు. ఇదే కాంగ్రెస్ వచ్చాక వచ్చిన మార్పు అని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు మహాలక్ష్మి రూ. 2,500, తులం బంగారం, ఆరుగ్యారెంటీ పథకాల హామీలు అమలు కాలేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి బాండు పేపర్ రాసిచ్చి ఖమ్మం వాసులను మోసం చేశాడన్నారు. మహాలక్ష్మి పథకం రూ. 2500పథకం కింద 11నెలలుగా 27,500 రూపాయలను కాంగ్రెస ప్రభుత్వం ఒక్కో మహిళకు బకాయి పడిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఈ 11 నెలల్లో 6 లక్షల పెళ్లిళ్ల జరిగాయని, అంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 6 లక్షల తులాల బంగారం తెలంగాణ ఆడబిడ్డలకు బాకీ పడిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు ఏడాదిలోపునే అనుకుంటున్నారని, మళ్లీ వచ్చేది తమ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ ఉచిత బస్సు తప్ప అంతా తుస్సు అన్నారు. ఉచిత బస్సు పెట్టి బస్సుల ట్రిప్పులను తగ్గించి మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అందరి దేవుళ్లపై ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి దేవుళ్లను, రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశాడని విమర్శించారు. సీఎం రేవంత్ తీరు అయితే ఒట్లు, లేకపోతే తిట్లు పనిచేసేది తక్కువ, మాటలెక్కువని ఎద్దేవా చేశారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయలంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అదానీ వద్ద 100 కోట్లు తెచ్చుకున్నాడని, లోపలికెళ్ళి వేరే.. బయటకెళ్లి వేరే విరాళాలు ఇచ్చాడని దీనిపై విచారణ చేసి సీఎంను అరెస్టు చేయాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేదించి అక్రమ కేసులు పెడితే మేం అధికారంలోకి వచ్చాక మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలు అమలు చేసేదాక బీఆర్ఎస్ వదిలిపెట్టబోదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో మార్పులు చోటు చేసుకున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇవ్వకుండా మార్పు తీసుకువచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి నెలా అక్కాచెల్లెళ్లకు రూ. 2500 ఇస్తామని చెప్పి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఇవ్వలేదని, దాంతో వారికి ప్రభుత్వం రూ. 27,500 బాకీ పడ్డారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మల ఇలాకాలో

# సిండికేటేలు

- ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో వ్యాపారం తీరే వేరు
- రైతులకు ధరించారని మద్దతు ధర
- తేమశాతాన్ని బూచి చూపిస్తూ తక్కువే దర కే కొనుగోలు
- మార్కెట్లో దళారులదే ఇష్టారాజ్యం
- చూసి చూడనట్లు వేలస్తున్న అధికారులు



**ఖమ్మం, నవంబర్22( నినాదం న్యూస్):**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న. ఖమ్మం మార్కెట్ యార్డ్ లో సిండికేట్లు వ్యవహరిస్తున్నారు.... ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ.... అవి రైతుకు దరి చేరడం లేదు... పత్తిలో ఉన్న తేమశాతాన్ని మిషన్ల ద్వారానే పరిశీలించాలని....ఆదేశాలు ఉన్నప్పటికీ వ్యాపారులు ససిమేరా అంటున్నారు... ఇష్టానుసారంగా పరిశీలించి తమకు అనుకూలంగా రేట్లును నిర్ధారిస్తున్నారు..... ఇది ఏమని రైతు అడుగుతే... వారు తీసుకొచ్చిన సరుకును కొనుగోలు చేయటానికి నిరాకరిస్తున్నాడు.... వ్యవసాయ అధికారులు గుర్తించిన వ్యాపారులే కాకుండా..... వారి అనుచరుల పేరుతో దళారలను రంగంలోకి దింపి ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఈ విషయాలు అన్నీ మార్కెట్ అధికారులకు తెలిసినప్పటికీ అటువైపుగా కన్నీటి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో సిండికేట్ అయిన పత్తి వ్యాపారులు రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులకు దక్కకుండా ఇబ్బందులు పెడుతున్నారు.ఈ సీజన్ లో ఇప్పటి వరకు ఖమ్మం వ్యవసాయమార్కెట్లో ఒక్క పత్తి రైతుకు కూడా కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.7521 దక్కకపోవడంగమనార్హం. గరిష్టంగా రూ.7 వేలకు మించకుండాపత్తి బేరం చేస్తున్నారు. మార్కెట్ కు వచ్చిన పత్తిని చేత్తోని చూసి రేటు నిర్ధారణ చేసి రైతులకు చెప్పిన తర్వాత కాంటాల సమయంలో క్వింటాకు మరోరూ.200 వరకు రేటు తగ్గిస్తున్నారు. తేమ శాతంఎక్కువగా ఉందని, అంత రేటు పెట్టలేమని కొర్రీలుపెడుతున్నారు. తేమ శాతాన్ని మిషన్లతో చెక్ చేయకుండానే రేటు డిసైడ్ చేస్తున్నారు. 20 మందిలో ముగ్గురు మాత్రమే తేమ శాతం మిషన్లను ఉపయోగిస్తున్నారు. అప్పటివరకు మార్కెట్లో ఎదురుచూసినరైతులు తెచ్చిన పంటను అమ్ముకునేం దుకు మరుసటిరోజు వేచి చూడలేని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పినరేటుకే ఒప్పుకుంటున్నారు. ఈ నామ్ ప్రకారం ఆన్లైన్ బిడ్డింగ్ అయిన ధరలను రైతులకు చెప్పకుండావ్యాపారులు నిండా ముంచుతున్నారు.

రైతులకుమార్కెట్లో మద్దతు ధర దక్కకపోవడంపై ఇటీవల కలెక్టర్ఆదేశాలతో 18 మంది ట్రేడర్లకు, ఒక కమిషన్ దారుడుకి, అధికారులకు నోటీసులు జారీ చేశారు. మూడురోజుల్లో సమాధానం చెప్పాలని సూచించారు. నోటీసులపై మండి పడుతున్న ట్రేడర్లు... ప్రస్తుతం మార్కెట్లో నడుస్తున్న రేట్ల కంటే ఎక్కువ పెట్టలేమని, అవసరమైతే కొనుగోళ్లు నిలిపివేస్తామని చెబుతున్నారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల ద్వారా ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

**- వ్యాపారలకు అనుకూలంగానే అధికారులు**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో వ్యాపారులకే వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పత్తిలో ఉన్న తేమశాతాన్ని మిషన్ ధర అనే పరిశీలించాలని, అలాకాకుండా కొంతమంది వ్యాపారులు చేతితో పరిశీలించి రేటు నిర్ణయిస్తారని,ఆ విధంగా నిర్ణయించవద్దని ప్రభుత్వ ఆదేశాలున్నాయి. ఇటీవల కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగాతనిఖీ చేసిన సమయంలోనూ మిషన్లను ఉపయోగించకపోవడంపై సీరియస్ అయ్యారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న 16మిషన్లను తప్పకుండావాదాలని, అవసరమైతే ఎక్కువ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. కానీ మార్కెట్ గ్రేడ్ 1కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బస్తాల్లో పత్తిని రైతులు తొక్కుకొని తీసుకురావడం వల్లపత్తిటైట్ గా ఉంటుందని, మిషన్ ఉపయోగిస్తే తేమశాతం ఎక్కువగా చూపిస్తుందని, దీని వల్ల రైతులకేఅన్యాయం జరుగుతుందని చెబుతున్నారు. అందువల్లనే ట్రేడర్లు ఉన్న సమయంలో మిషన్ల ద్వారాతేమ శాతం చూడొద్దని సూచిస్తున్నారు. కలెక్టర్ చెప్పిన ఎందుకు మిషన్లు వాడడం లేదని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులకు కూడా మార్కెట్ సెక్రటరీ ఆఫ్ది రికార్డు ఇదే సమాధానం చెబుతున్నారు. మిషన్ల పనితీరుకు భిన్నంగా మార్కెట్ సెక్రటరీ చెబుతున్నలాజిక్ ను విన్న రైతులు మాత్రం మండిపడుతున్నారు. తమకు మద్దతు ధర దక్కడం ఆయనకు ఇష్టంలేదా అని ప్రశ్నిస్తున్నారు.

**ఖరీదుదారు గుమస్తాలే కాంటాలు:**


రెగ్యులర్గా మార్కెట్ కు పత్తి బస్తాలు వస్తున్నసమయంలో దడువాయిలు లేకుండా కొన్ని బస్తాలను నేరుగా ఖరీదుదారు గుమస్తాలే కాంటాలు వేసుకుంటున్నారు. మార్కెట్లో ప్రతి బస్తా కాంటా ప్రక్రియదడువాయి చేతుల మీదుగానే జరగాల్సి ఉండగా,దడువాయి వేసిన లెక్కల ఆధారంగానే వ్యాపారులనుంచి మార్కెట్ ఫీజును వసూలు చేస్తారు. కొందరువ్యాపారులు మార్కెట్ ఫీజు కట్టకుండా జీరో దందానడిపిస్తూ ఇలాంటి జిమ్మిక్కులకు పాల్పడుతున్నారు.మార్కెటింగ్ శాఖ అధికారులు మాత్రం ఇలాంటిజీరోదండా రేట్ డిఫరెన్స్ (ఆర్డీ) ను లైట్ తీసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. దీనిపై వివరణ కోసంమార్కెట్ కార్యదర్శిని సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.



# సన్నాలకు 500 బోనస్ విడుదల

**హైదరాబాద్:** సన్నాలు పండిరచిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది.ఈ వానాకాలం సీజన్?లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డ రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డ వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపిస్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంటర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పాటు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూపాయల బోనస్ మొత్తం తెలంగాణ గ్రావిరీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది. బాదావత్ నరేశ్, హాతియా తండా, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా నామూడెకరాల్లో పండిన వడ్లను పాలేరు ఐకేపీ సెంటర్ లో మూడు రోజుల కిందట కాంటా వేశారు. 59 క్వింటాళ్ల 20 కేజీలు అయ్యాయి. వాటికి సంబంధించిన డబ్బులు లక్షా 37 వేల 344 రూపాయలు వచ్చాయి. కనీస మద్దతు ధర 2,320 చొప్పున కొనుగోలు చేశారు. ఈ డబ్బులను నా ఖాతాలో ప్రభుత్వం వేసింది. వడ్లకు సంబంధించిన బోనస్ కూడా నిన్న సాయంత్ర మా ఖాతాల్లో వేసింది. నాకు 29,600 బోనస్ సొమ్ము వచ్చాయి..





# రాజస్థానీ చికెన్ కర్రీ

**కావలసినవి**

| | |
|---|---|
| చికెన్ | - అరకేజీ |
| ఉల్లిపాయలు | - రెండు |
| పెరుగు | - ఒక కప్పు |
| అల్లం పేస్ట్ | - ఒక స్పూన్ |
| వెల్లుల్లి పేస్ట్ | - ఒక స్పూన్ |
| ఎండు మిర్చి | - నాలుగు |
| లవంగాలు | - ఐదు |
| బిర్యానీ ఆకు | - 1 |
| దాల్చినచెక్క | -అంగుళం ముక్క |
| మిరియాలు | - 8 |
| జీరా | - ఒక స్పూన్ |
| కొత్తిమిర పౌడర్ | - 3 స్పూన్లు |
| కారం | - 4స్పూన్లు |
| పసుపు | - అరస్పూన్ |
| చికెన్ మసాలా | - ఒక స్పూన్ |
| నిమ్మరసం | - ఒక స్పూన్ |
| ఆయిల్ | - సరిపడగా |
| సాల్ట్ సరిపడా | |



**తయారీ :**

ముందుగా చికెన్ ను శుభ్రంగా కడిగి నిమ్మరసం,సాల్ట్ వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. తరువాత స్టవ్ వెలిగించి పాన్ పెట్టి ఆయిల్ వేసి వేడి చేసి లవంగాలు, మిరియాలు,జీరా, దాల్చిన చెక్క,ఎండుమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి బ్రౌన్ కలర్ వచ్చె వరకు వేయించి చల్లారక వాటిని మిక్సిలో వేసి గ్రైండ్ చేసుకోవాలి. తరువాత స్టవ్ వెలిగించి పాన్ పెట్టి ఆయిల్ వేసి చికెన్ వేసి అందులో పసుపు, కారం, కొత్తిమిర పౌడర్ అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి వేగనివ్వాలి. పది నిముషాల తరువాత గ్రైండ్ చేసుకున్నమసాలా పేస్ట్ వేసి కొద్దిసేపు వేయించి అందులో పెరుగు, చికెన్ మసాలా వేసి కలిపి మూతపెట్టి ఒక పదినిముషాలు ఉడకనివ్వాలి. ఆయిల్ పైకి తేలిన తరువాత స్టవ్ ఆఫ్ చేసి సర్వింగ్ బౌల్ లోకి తీసుకుని కొత్తిమిరతో గార్నిష్ చేసుకుని చపాతితో కాని, రైస్ తో కాని సర్వ్ చేసుకోవాలి.

# కార్న్ కట్లెట్

**కావలసిన పదార్థాలు :**

మొక్కజొన్న గింజలు : 2 కప్పులు,
శనగపిండి : కప్పు.
పచ్చిమిర్చి : 5,
నూనె : సరిపడా
కొబ్బరి తురుము : కప్పు,
బ్రెడ్ పొడి : 100 గ్రాములు
కొత్తిమీర : అరకప్పు,
అల్లంవెల్లులి పేస్టు : టేబుల్ స్పూన్,



**తయారుచేసే పద్ధతి ..**

ముందుగా మొక్కజొన్న గింజలు, కొబ్బరి తురుము, పచ్చిమిర్చి, కొత్తిమీర వీటిని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇందులో శనగపిండి, అల్లంవెల్లులి పేస్టు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఆ పేస్ట్ ను ముద్దలా తీసుకుని గుండ్రం గా చేసి ఒత్తి వీటిని బ్రెడ్ పౌడర్లో అద్దుకుని పక్కకు పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి పెనం మీద కొద్దిగా నూనె వేసి కట్లెట్స్ను వేసి రెండు పక్కల బ్రౌన్ కలర్ వచ్చె వరకు కాల్చాలి. అంతే టేస్టీ కార్న్ కట్లెట్ రెడీ దీన్ని టమాటో సాస్ తో కానీ చిల్లి సాస్ తో తీసుకోవచ్చు..

# వెజిటేబుల్ మసాలా గ్రేవీ

**కావలసినవి**

కాలీఫ్లవర్ - ఒకటి
క్యారట్లు - నాలుగు
బీన్స్ - 150 గ్రాములు
పచ్చి బఠాణీలు - అర కప్పు
అల్లం,- చిన్న ముక్క
వెలుల్లి - నాలుగు రెబ్బలు
పచ్చిమిరపకాయలు - 4
గరం మసాలా పొడి - ఒక స్పూన్
పసుపు - అర స్పూన్
జీడిపప్పు, బాదాం - రెండు స్పూన్లు
ఫ్రెష్ క్రీం - ఒక స్పూన్
గసగసాలు - 1 స్పూన్
వెల్లుల్లి - నాలుగు రెబ్బలు
నువ్వులు - 50 గ్రాములు
జీడిపప్పులు, వేరుసెనగలు -2 స్పూన్లు
ఎండు మిరపకాయలు - రెండు
ఇలాచి - 3
పెరుగు - 1 కప్పు
ఉప్పు - తగినంత
అల్లం పేస్ట్ - ఒకటిన్నర స్పూన్
ఉల్లిపాయలు - 3
లవంగాలు - 4
నూనె - తగినంత
టొమాటోలు - 3
మిరియాలు - అర స్పూన్
జీలకర్ర- అర స్పూన్

**తయారు చేసే విధానం**

ముందుగా కూరగాయలను ముక్కలుగా కట్ చేసి ఉడికించుకోవాలి. తరువాత కడాయి పెట్టి నూనె వేసి అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరపకాయల ముక్కలు వేసి వేయించాలి. ఇప్పుడు ఉడికించుకు న్న కూరగాయల ముక్కలు వేసి తరువాత గరం మసాలా కొద్దిగా డ్రై ఫ్రూట్స్ వేసి ఉడికించాలి.





**గ్రేవీ తయారీ**

డ్రై ఫ్రూట్స్‌ను మరిగిన నీళ్ళలో వేసి రెండు నిముషాలు ఉంచి తరువాత తీసి పేస్ట్ చేసుకోవాలి. ఇప్పుడు ఉల్లిపాయలను సన్నగా తరిగి నూనెలో వేయించి పేస్ట్ చేసుకోవాలి. తరువాత టొమాటోలు కూడా కడిగి కట్ చేసి ఉడికించి పేస్ట్ చేసుకోవాలి. తరువాత పాన్ పెట్టి నూనె వేడి చేసి మసాలా దినుసులన్నింటిని వేసి వేయించాలి. తరువాత వెల్లుల్లి, అల్లం పేస్ట్ వేసి వేగాక వరుసగా ఉల్లిపాయ పేస్ట్, టొమాటో పేస్ట్ ,జీడిపప్పు పేస్ట్ వేసి కాసేపు ఉడికాక ముందుగా మనం ఉడికించి పెట్టుకున్న కూరగాయ ముక్కల్లో ఈ గ్రేవీ అంతా వేసి స్టవ్ పై పెట్టాలి ఇప్పుడు ఇందులో పసుపు, గరం మసాలా పొడి, పెరుగు, ఉప్పు వేసి నూనె పైకి తేలే వరకు ఉడికించి సర్వింగ్ బౌల్ లోకి తీసుకుని పైన క్రీం వేసుకుని సర్వ్ చేసుకోవాలి

# తెలిసే చేసినా.. తెలియకుండా చేసినా..!




తెలిసే చేసినా.. తెలియకుండా చేసినా.. కొన్ని పొరపాట్ల వల్ల జరిగే నష్టం తీవ్రంగా ఉంటుంది. ఈ విషయాన్ని పూజా హెగ్డే లాంటివారికి ప్రత్యేకించి చెప్పాలా.? మామూలుగా అయితే నో అనే ఆన్సరే వినిపిస్తుంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓ మాట చెప్పి చూడండి అనే సలహాలు కూడా ఉన్నాయి.. ఇంతకీ పూజకి ఏం చెప్పాలి.? పూజా హెగ్డే తెలుగు ల్లో నటించి ఎన్నేళ్లయిందో తెలుసా.. ఇప్పటికి రెండేళ్లు పూర్తయ్యాయి. 2022లో తెలుగుల్లో కనిపించారు పూజా. ఆ ఏడాదే రాధేశ్యామ్,ఆచార్య వచ్చింది. టాలీవుడ్లో పూజ కెరీర్కి డోకా లేదనే ఫీలింగ్ కూడా కనిపించింది. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. సౌత్లో కలర్ఫుల్ కెరీర్ని కాదనుకుని నార్త్ బాట పజి అయితే అక్కడ అనుకున్నంత సక్సెస్ కాలేదు. ఆ విషయాన్ని వెంటనే గ్రహించి, ఇక్కడి అవకాశాల మీద మరింత ఫోకస్ పెట్టి ఉంటే పోయేది. ఆ పని కూడా చేయలేదు ఈ బ్యూటీ.



ఎఫ్3లో లైఫ్ అంటే మినిమమ్ ఇట్టా ఉండాలి తర్వాత.. పాటలకు స్పెషల్గా స్టెప్పులేయడం కూడా మానేశారు. ప్రస్తుతానికి హిందీలో డిలే అవుతున్న దేవా మూవీ.. 2025లో రిలీజ్కి రెడీ అవుతోంది. సూర్యతో సూర్య 44 మూవీ చేశారు పూజ. అలాగే దళపతి విజయ్ ఆఖరి లోనూ హీరోయిన్గా నటిస్తున్నారు. తెలుగులో సాయిధరమ్ తేజ్తో జోడీ కడతారనే మాటలు వినిపించినా.. అందులో నిజానిజాలేంటో తెలియాల్సి ఉంది.

సోయగం
Soyagam